సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
17వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
బుధవారం 22, మే 2024 పేజీలు - 8

# పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చనలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగే శ్వరుడిని కొలిచి చర మూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 47,74,123.

# ఎమ్మెల్సీ అభ్యర్థిరాకేష్ రెడ్డిని గెలిపించండి : కేటీఆర్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : వరంగల్ ఖమ్మం నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి తరుపున నల్లగొండ బార్ అసోసియేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ మంత్రులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, నాగర్‌కర్నూల్ ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్, నల్లగొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో నల్లగొండ బార్ అసోసియేషన్ తనను ముందుండి నడిపించిందని తనకు తల్లి లాంటిదని అన్నారు. పట్టభద్రుల ఎన్నికలు అంటే మేధావులు, ఉద్యోగులు, యువత, ఎంతో పరిణితితో సమాజ శ్రేయస్సు దృష్టిలో ఉంచుకొని అభ్యర్థిని ఎన్నుకున్న చరిత్ర ఈ నల్లగొండకు ఉందని ఈ ఎన్నికలలో న్యాయవాదులు అభ్యర్థుల గుణగణాలను ఎవరివల్ల మంచి జరుగుతుందో ఎవరివల్ల సమాజానికి నష్టం వాటిల్లుతుందో అలోచించి మీరే జడ్జిలై తీర్పు నివ్వాలని కోరారు. రాకేష్ రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపించినట్లయితే నిరుద్యోగ యువతకు అండగా ఉంటానని ప్రశ్నించే గొంతుకనై మీ గళాన్ని కౌన్సిల్‌లో వినిపిస్తానన్నారు. 27 తేదీ జరిగే ఎన్నికలలో సీరియల్ నెం.3 తన పేరు పక్కన మొదటి ప్రాధాన్యత ఓటు



1 అంకె వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ వైస్ ప్రసిడెంట్ శ్రీనివాస చక్రవర్తి, కార్యదర్శి లింగయ్య గౌడ్ సీనియర్ న్యాయవాదులు...మునగాల నారాయణ రావు,లోడంగి గోవర్ధన్, జి.వెంకటేశ్వర్లు, కే.జవహర్ జి.జవహర్, శంకరయ్య, మంద నాగేష్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్వామి వారు కాళీయమర్ధన అలంకారంలో భక్తులకు దర్శనం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : తెలంగాణ పవిత్ర పుణ్యక్షేత్రం యాదాద్రిలో శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జయంతి ఉత్సవాలు రెండోరోజు వైభవంగా జరుగుతున్నాయి. వేదపారాయణాలు, వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య నరసింహుడి జయంతి ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. నారసింహుని జయంతి ఉత్సవాల్లో రెండోరోజైన ఇవాళ కాళీయమర్ధన అలంకారంలో అలయ తిరుమాడ వీధిలో ఊరేగుతూ కనువిందు చేశారు యాదాద్రి నరసింహుడు. అంతకుముందు స్వామివారికి నిత్య మూలమంత్ర హావనములు, లక్ష పుష్పార్చన పూజలు నిర్వహించారు. లక్ష పుష్పార్చనకు ముందు ముందు స్వామివారికి మంగళ నీరాజనం, మంత్రపుష్పములతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయంతి ఉత్సవాల్లో చివరి రోజైన రేపు సహస్ర ఘటాభిషేకంతో ఉత్సవాలను ఆలయ అర్చకులు పరిసమాప్తి పలకనున్నారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి, డిఇఓ డి.భాస్కర్ శర్మ, ఏఈఓ దూ శెట్టి కృష్ణ, సురేందర్ రెడ్డి, నరేష్, భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ నృత్య ప్రదర్శన చేస్తూ గిరి ప్రదర్శన

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి జయంతి ఉత్సవాలలో భాగంగా కొండ కింద వైకుంత ద్వారం వద్ద సాంస్కృతిక విశ్వ కళామండలి వ్యవస్థాపక అధ్యక్షులు కూచిపూడి నృత్య గురువులు కే రాంనరసయ్య, ప్రసాద్ రాయుడు, కూచిపూడి నృత్య కళా కారుని ఆర్ గాయత్రి, రాంపల్లి మేడ్చల్ వాస్తవ్యులు రెండవ నృత్య గిరి ప్రదర్శన, స్వాతి నక్షత్రము, జయంతి ఉత్సవాలను పురిష్కరిం చుకొని, కొండ చుట్టూ సాంస్కృతిక నృత్యం చేస్తూ గిరి ప్రదర్శన చేపట్టారు. ప్రతి మాసం స్వాతి నక్షత్రం రోజున ఈ విధంగానే నృత్య ప్రదర్శన చేపడతామని వ్యవస్థాపక అధ్యక్షులు రాం నరసయ్య తెలిపారు.





# ఓటరులు ప్రశాంతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

## ఎన్నికల అధికారి హరిచందన



**నల్గొండ జిల్లా బ్యూరో**

వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నిక సందర్భంగా ఓటర్లు ఓటు వేసే సందర్భంగా చేయదగినవి, చేయకూడని అంశాలపై జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం -నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన వివరంగా తెలియజేశారు. ఓటర్లు వారు ఓటు వేసే అభ్యర్థికి ఎదురుగా బ్యాలెట్ పేపర్‌తో పాటు ఎన్నికల సంఘం ద్వారా సరఫరా చేయబడిన వాయిలెట్ స్కెచ్ పెన్‌ను మాత్రమే ఉపయోగించాలని తెలిపారు. ఓటరు ఓటు వేసేందుకు ఎంచుకున్న అభ్యర్థికి ఎదురుగా 1, లేదా 2, లేదా 3, 4 ప్రాధాన్యత క్రమంలో మాత్రమే అంకెల రూపంలో పేర్కొనాల్సి ఉంటుందని తెలిపారు. మొదటి ప్రాధాన్యత ఓటు కింద 1వ అంకెను, ఒక అభ్యర్థికి ఎదురుగా ఉన్న స్థలంలో మాత్రమే మార్కు చేయవలసి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ఎంతమంది అభ్యర్థులు పోటీలో ఉన్నప్పటికీ, బ్యాలెట్ పేపర్ లో పోటీలో ఉన్న అభ్యర్థుల పేర్లకు ఎదురుగా 1,2,3, వంటి అంకెల రూపంలో మాత్రమే ప్రాధాన్యత క్రమంలో ఓటు వేయాలని వెల్లడించారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు పోటీలో ఉన్న అభ్యర్థులకు ఎదురుగా భారతీయ సంఖ్యలైన 1,2,3,లేదా రోమన్ తరహాలో మార్క్ చేయవచ్చని పేర్కొన్నారు. ఒకవేళ ఓటరు నోటాకు ఓటు వేయవలసి నట్లయితే బ్యాలెట్ పేపర్ పై 1,2,ప్రాధాన్యతల తర్వాత 3వ ప్రాధాన్యతా ఓటును నోటాకి ఎదురుగా మార్క్ చేయవచ్చని తెలిపారు. ఓటర్లు ఓటు వేసేటప్పుడు చేయకూడని అంశాలను కలెక్టర్ వివరిస్తూ బ్యాలెట్ పేపర్ పై ఇద్దరు అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యత ఓటు 1వ సంఖ్య ఇవ్వకూడదని, అలాగే బ్యాలెట్ పేపర్ పై సంతకం చేయడం, లేదా ఇనిషియల్ వేయటం, పేరు, అక్షరాలు వంటివి రాయకూడదని వెల్లడించారు. ఓటరు బ్యాలెట్ పేపర్ పై 1,2,3,4,5 సంఖ్యల రూపంలో మాత్రమే ప్రాధాన్యతను ఇవ్వాలని, పదాల రూపంలో, వన్, టూ, త్రీ అని రాయకూడదని స్పష్టం చేశారు. అలాగే బ్యాలెట్ పేపర్ పై రైట్ మార్క్ టిక్ చేయడం లేదా ఇంటు మార్కు పెట్టడం వంటివి సైతం చేయకూడదని పేర్కొన్నారు .ఒకే అభ్యర్థికి రెండు ప్రాధాన్యతలు ఇవ్వకూడదని, ఉదాహరణకు ఒకే అభ్యర్థికి 1,2 సంఖ్యలు వేయకూడదని వెల్లడించారు. అంతేకాక బ్యాలెట్ పేపర్ పై అభ్యర్థికి కేటాయించిన స్థలంలో మాత్రమే 1,2,3, అంకెలు వేయాలని, అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులకు వచ్చేలా నంబర్ మార్కు చేయకూడదని వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటర్లు వారి ఓటు ను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు.

సూర్య



# తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి



మునుగోడు, మేజర్‌న్యూస్ : తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని ఊకోండి గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు, పోలీస్‌లు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని ఊకోండి గ్రామానికి చెందిన గీత కార్మికుడు నకిరేకంటి అంజయ్య(58) రోజు వారీగా వృత్తి పరంగా తన వ్యవసాయ పొలంలో అన్న తాటి చెట్టును కల్లు తీయడానికి చెట్టు పైకి ఎక్కి కల్లు తీసుకొని దిగుచుండగా దురదృష్టవాత్తు తన మోకు గొలుసు తెగి కింద పడగా తలకు తీవ్ర గాయమైంది. అదే సమయంలో వేరే చెట్టు పైన గీత కార్మికుడు సిద్దగోని సత్తయ్య చూసి అంజయ్య కుమారులకు తెలియజేయగా కుటుంబ సభ్యులు వెంటనే అంబులెన్స్‌కు ఫోన్ చేసి నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినారు.డాక్టర్లు పరిస్థితి విషమంగా ఉందని చెప్పడంతో హైదరబాద్‌కు తరలించగా మార్గమధ్యంలోనే చనిపోయారు. నక్రీకంటి అంజయ్య ఒక బార్య, ఇద్దరు కూతురులు, ముగ్గురు కుమారులు ఉన్నారు. నకిరేకంటి అంజయ్య కుమారుడు నకిరేకంటి శ్రీను పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు తెలిపారు.

### రత్నపురం శ్రీశైల్యం ఆద్వర్యంలో

# గుజ్జల ప్రేమేంధర్‌రెడ్డిని గెలిపించాలని ప్రచారం



భువనగిరి మేజర్‌న్యూస్ఃబిజెపి భువనగిరి పట్టణ శాఖ ప్రదాన కార్యదర్శి రత్నపురం శ్రీశైల్యం ఆద్వర్యంలో బిజెపి ఎంఎల్‌సి(పట్టభద్రుల)ఎన్నికలలో భాగంగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని రిటైర్డ్ ఉద్యోగం సంఘం సభ్యులను మరియు జిల్లా కేంద్రంలోని గ్రంధాలయంలో ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచారంనకు ముఖ్య అతిధిగా భువనగిరి మున్సిపాల్ వైస్ చైర్మన్ మాయ దశరధ పాల్గోన్ని మాటలాడుతు గత 50సంవత్సరాలు దేశంను పాలించిన కాంగ్రేస్ పార్టీ స్కాంలు చేసినదని తెల్పారు.తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు ప్రజలకు ఆరు గ్యారంటి పథకాలతో హమీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హమీలను అమలు చేయడంలేదని అన్నారు.రాష్ట్రంలో మనుగడను కోల్పోయిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు.ఈ ప్రచారంలో జిల్లా అధికార ప్రతినిధి నీలం రమేష్,తదితర నాయకులు పాల్గోన్నారు.

# బిజెపితోనే దేశ అభివృద్ధి

### అనిల్ రెడ్డి, రామకృష్ణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : బిజెపి తోనే దేశం అభివృద్ధి చెందుతుం దని బిజెపి జిల్లా నాయకులు గోపి డి అనిల్ రెడ్డి, కుక్కడపు రామ కృష్ణ అన్నారు. మాల్ వెంకటేశ్వర నగర్‌లో చింతపల్లి భాజపా యువ నాయకులు పోలగోని బాలరాజ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనిగిరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ బ్రహ్మాచారి, రాజేష్ సాగర్, శ్రీరాములు, పల్లపు. శీను, గోవిందరాజు, మట్ట జంగయ్య గౌడ్, కే.వేణు ఉన్నారు.

### ఫెర్టిలైజర్ షాపులలో

# వ్యవసాయ అధికారులు విస్తృత తనిఖీలు

**- అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు - దేవరకొండ ఏ.డి శ్రీలత**





చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా కలెక్టర్ దాసరి హరిచంద్ర ఐఏఎస్, జిల్లా వ్యవసాయ అధికారి పి.శ్రవణ్ కుమార్ ఆదేశాల మేరకు, సహాయ వ్యవసాయ సంచాలకులు దేవరకొండ ఆర్.శ్రీ లక్ష్మీ అధికారులతో కలిసి చింతపల్లి మండల వ్యాప్తంగా ఫెర్టిలైజర్ షాపుల్లో తనిఖీలు నిర్వహించారు. చింతపల్లి మండల వ్యవసాయ అధికారిని పి.శ్రావణి కుమారి తమ సిబ్బందితో, చింతపల్లి మండలంలో గల చింతపల్లి, కురుమేడు, వింజమూరు ,గోడకొండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని మాల్ వెంకటేశ్వర్ నగర్ లో గల విత్తన డీలర్ల షాపులను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ తనిఖీలలో పత్తి విత్తన స్టాక్ వివరాలు, వాటి యొక్క ఇన్వాయిసులు, అమ్మకం వివరాలు, వాటి యొక్క బిల్ పుస్తకాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. దేవరకొండ డివిజన్లో గల అన్ని విత్తన డీలర్లకు తమ షాప్ వద్ద ప్రత్తి ప్యాకెట్ ఎమ్మార్పీ ధర 864/-, ఎక్కువ ధరలకు విక్రయిస్తే స్థానిక మండల వ్యవసాయ అధికారికి ఫోన్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలియచేయు ఫ్లెక్సీ ఏర్పాటు చేయవలసినదిగా వ్యవసాయ అధికారులు తెలిపారు.. ఈ సీజన్లో వ్యవసాయ శాఖ విత్తన విక్రయాలపై నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. విత్తన చట్టం - 1966 మరియు .ఎస్ సి ఓ -1983 చట్టాలను ఉల్లంఘిస్తే డీలర్ల పై కఠిన చర్యలు తీసుకుంటామని ఆదికార్లు తెలిపారు.. ప్రతి రైతు విత్తనాలను అధికృత డీలర్ల వద్ద ఎమ్మార్పీ ధరకు మించకుండా తగిన రసీదు పొంది కొనుగోలు చెయ్యాలని సూచించారు.. ప్రత్తి విత్తనాలు అన్ని కంపెనీలు ధ్రువీకరించబడినవే కనుక రైతులు ఏదో ఒక కంపెనీ విత్తనాలు మరియు ప్రత్యేకంగా ఒకే రకం విత్తనాలు కావాలని పట్టుబట్టకుండా, అందుబాటులో ఉన్న ప్రత్తి విత్తనాలు కొనుగోలు చేయగలరని మనవి చేశారు. దేవరకొండ డివిజన్లో గల మండల వ్యవసాయ అధికారుల పేర్లు, ఫోన్ నెంబర్లు పత్రిక విలేకరుల ద్వారా తెలియచేస్తున్నాము. వివిధ గ్రామాల్లో ఉన్న రైతులు ఏదైనా సమస్య ఉంటే ఈ నెంబర్లకు ఫోన్ చేయాలని ఎడి. శ్రీలక్ష్మి తెలిపారు. దేవరకొండ మండల వ్యవసాయ అధికారి కే .రవికుమార్ 7288894178, కొండ మల్లేపల్లి మండల వ్యవసాయ అధికారి వెంకన్న 7288800012, పెద్ద అడిసర్లపల్లి మండల వ్యవసాయ అధికారి రావుల .పాండు 7288894182, చందంపేట మండల నేరేడుగొమ్ము వ్యవసాయ అధికారి లక్పతి 7288894179, డిండి మండల వ్యవసాయ అధికారి నాగేశ్వర రావు 7288894180, చింతపల్లి మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణి కుమారి 7288894181.

# దేశంలో మూడోసారి ప్రధానమంత్రి మోడీనే

**భాజపా ఎమ్మెల్సీ అభ్యర్థి మద్దతుగా కార్యకర్తలు మాల్ మార్కెట్లో ఇంటింటి ప్రచారం**



చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేశానికి మోడీ అవసర మని, మూడవసారి కూడా మోడీనే ప్రధానమంత్రి అవుతారని భాజపా జిల్లా నాయకులు గోపిడి అనిల్ రెడ్డి, కే.రామకృష్ణ అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మద్ద తుగా మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో భాజపా కార్యకర్తలు పట్టభద్రులను కలిసి ఓటు వేయాలని అభ్యర్థించారు. భాజపా అభ్యర్థి గెలిస్తే విద్యావంతులకు ఎంతో మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భాజపా నాయకులు కనిగిరి గోవర్ధన్, మాజీ సర్పంచ్ కాసోజు బ్రహ్మాచారి, రాజేష్ సాగర్, మట్ట జంగయ్య గౌడ్, మండల యూత్ నాయకులు బాలరాజ్ తదితరులు ఉన్నారు.

# గువ్వల బాలరాజును మర్యాద పూర్వకంగా కలిసిన కంకణాల




చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ దశదిన కార్యక్రమంలో అచ్చంపేట మాజీ శాసన సభ్యులు గువ్వల బాలరాజు పాల్గొన్నారు. హైదరాబాద్ తిరుగు ప్రయాణంలో చింతపల్లి మండలం సాయి అన్నపూర్ణ హొటల్ వద్ద బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, నాంపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా యద్రవరం నరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు





కోదాడ, మేజర్ న్యూస్ : యద్రవరం దూళ్లగుట్టపై వెలసిన బాల ఉగ్ర లక్ష్మీ నర్సింహ స్వామి కళ్యాణ మహోత్సవాలను ఆలయ చైర్మన్ నలజాల జగన్నాథం, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గణపతి పూజ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తదితర పూజలను ప్రధాన అర్చకులు నర్సింహమూర్తి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. బుధవారం నృసింహ జయంతి సందర్భంగా పలు వేడుకలు, పూజలు నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు. గౌరవ అధ్యక్షుడు బాషబోయిన భాస్కర్‌రావు, వీరేపల్లి బ్రహ్మయ్య, బెల్లంకొండ ఉపేందర్, వీరేపల్లి నాగేంద్రప్రసాద్, బాషబోయిన చిన్న గోపయ్య, వెంకటయ్య, లక్ష్మీనారాయణ, కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యుదాఘాతంతో గేద మృతి

మునగాల, మేజర్‌న్యూస్ : విద్యుదాఘాతంతో గేద మృతి చెందిన సంఘటన మండలంలోని నేలమర్రిలో చోటుచేసుకుంది. బాధితురాలు నాగలక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం మేతమేసేందుకు గ్రామ శివారులో వెళ్ళగా ప్రమాదవశాత్తు విద్యుత్ తీగలు తాకడంతో అక్కడిక్కడే మృతి చెందినట్లు తెలిపారు.ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

# నేడు టెండర్ కం వేలం

కనగల్,మేజర్‌న్యూస్ః మండలంలోని ధర్వేశిపురం శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయం వద్ద 2024-2025 సంవత్సరాలకు గాను మంగళ వారం టెండర్ కం వేలం నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో జయరామయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. చలువ పందిళ్ళు,ఫ్లేక్సీ బ్యానర్స్,కిరాణ సామగ్రి సరఫరా,ఎలెక్ట్రికల్ డెకరేషన్,ప్రిటింగ్,అమ్మవారి వస్త్రాలు మరియు విఐపిల కండువలు,రంగులు సున్నాలు,ఎలక్ట్రికల్ సామగ్రి మరియు నీటి సౌకర్యం సామన్లు,మైక్ యండ్ సౌండ్,తలనీలాకు టెండర్ కం వేలం నిర్వహిస్తామన్నారు.ఏదైన జాతీయ బ్యాంకులో చెల్లుబాటు అయ్యోవిదంగా ఎల్లమ్మ అమ్మవారి పేరుమీద డిడిని తీసి ఆలయంలో సమర్పించాలన్నారు.

# సబ్సిడీపై జిలుగు, జనుము బస్తాలు

కనగల్, మేజర్‌న్యూస్ ః సబ్సిడీపై పచ్చి రొట్టే విత్తనాలు అయిన జిలుగు బస్తాలు, జనుము అందుభాటులో ఉన్నాయని ఏవో అమరేందర్‌గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులు నేరుగా కనగల్ వ్యవసాయ శాఖ,ఆగ్రోస్ రైతు సేవా కేంద్రలను సందర్శించి పొందాలన్నారు. జిలుగు30 కేజీ బస్తాకు రూ.1116, జనుము 40కేజీల బస్తాకు రూ.1448 చెల్లించి పొందాలన్నారు.రైతులు పట్టా పాస్‌పుస్తకం, ఆధార్ జీరాక్స్‌లను వెంట తీసుకొని రావాలన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృఎతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృఎతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృఎతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృఎష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృఎస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా పుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే పుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదవిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృఎత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ్' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృఎద్ధి కోసం కృఎషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృఎష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు. ప్రత్యేక చట్టం కావాలి దేశంలో సమసమాజం రావాలన్నా.

సూర్య


# మనిషి వికాసానికి దైవచింతనే ఏకైక మార్గం

- ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త, సరస్వతీ ఉపాసకులు శ్రీశ్రీ శ్రీ దైవజ్ఞ శర్మ పిలుపు
- కేదారేశ్వర దేవస్థానం దివ్య క్షేత్రంగా వెలుగొందడం ఖాయం
- ఆధ్యాత్మికత ద్వారానే సమాజం సంపూర్ణంగా వికసిస్తుంది
- జాజుల శ్రీనివాస్ గౌడ్ శ్రీ శ్రీ కేదారేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్
- మండలంలోని కోతులారం గ్రామంలో

ఘనంగా కేదారేశ్వర స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : మనిషి జీవించడానికి ఆహారం ఒక్కటే సరిపోదని ఆహారంతో పాటుగా అలవాట్లు సంప్రదాయాలు, నీతి నియమాలు, నడవడి కూడా ఎంతో ముఖ్యమని, అదేవిధంగా మనిషి సంపూర్ణంగా వికసించడానికి దైవచింతన కూడా ఏకైక పరిష్కార మార్గమని దైవచింతన కలిగి ఉన్నప్పుడే సమాజం సంపూర్ణంగా పరిడ వెళుతుందని ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, సరస్వతి ఉపవాసకులు, సంఖ్యాశాస్త్ర నిపుణులు శ్రీశ్రీశ్రీ దైవజ్ఞ శర్మ అన్నారు. మంగళవారం మునుగోడు మండలం కొతులారం గ్రామంలో శ్రీశ్రీశ్రీ కేదారేశ్వర దేవస్థానం ద్వితీయ బ్రహ్మోత్సవాలు, నాభి శిల బొడ్రాయి పండుగ కంఠమహేశ్వర బోనాల సందర్భంగా రెండవ రోజు జరిగిన శివపార్వతుల కళ్యాణ మహోత్సవంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ చైర్మన్ జాజుల అనిత శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. తదనంతరం భక్తులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ శాంతి, సౌభాగ్యం, సంతోషంగా ప్రతి మానవుడు గడపాలంటే ఆధ్యాత్మికత అలవాటుగా మార్చుకోవాలి అన్నారు. సమాజ వికాసించాలంతె మనిషిని, సాటి మనిషి ప్రేమించడం ఒక భక్తి మార్గం ద్వారానే సాధ్యపడుతుందని తెలిపారు. భక్తితో తమ జీవితాలను సంపూర్ణంగా చక్కదిద్దుకోవడానికి గుడిని బడిని వేదికగా చేసుకొని జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో కొతులారం గ్రామంలో వెలసిన శ్రీ కేదారేశ్వర స్వామి దేవాలయం రోజురోజుకు దేదీప్యమానంగా వెలుగొంది భవిష్యత్తులో ఈ ఆలయం దివ్య క్షేత్రంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి మనిషి ఎంతో ఖర్చు చేసుకొని కేదారేశ్వర యాత్రలకు వెళ్లాల్సిన అవసరం లేదని కొతులారంలో వెలసిన కేదారేశ్వర స్వామిని దర్శించుకుంటే సరిపోతుందని ఆయన అన్నారు. తన స్వగ్రామంలో కొట్ల రూపాయల వ్యయంతో అతి పురాతన శివాలయాన్ని పునర్నిర్మాణం చేసిన జాజుల శ్రీనివాస్ గౌడ్ గ్రామస్తుల సహకారంతో ఇంత పెద్ద దేవాలయాన్ని నిర్మించడం ఎంతో చారిత్రాత్మకమన్నారు. సమాజ సేవ, సామాజిక పోరాటంనీ నిత్యం అలవర్చుకున్న జాజుల శ్రీనివాస్ గౌడ్ సేవలు ఎంతో అభినందనీయులని అన్నారు. అనంతరం గ్రామస్తులు నాభి శిల బొడ్రాయి పూజ, కంఠమహేశ్వర స్వామి వార్లకు బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం గ్రామస్తులకు శివాలయం ఆవరణలో కందుల నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోతులారం తాజా మాజీ సర్పంచ్ జాజుల పారిజాత సత్యనారాయణ గౌడ్, నాయకులు జాజుల వెంకటేష్ గౌడ్, జాజుల కోటయ్య గౌడ్, నల్ల నాగిరెడ్డి, గురుజ నరసింహ గౌడ్, వట్టి కోటి వెంకటేష్, మారగాని శ్రీనివాసరావు, నరసింహ గౌడ్, జగదీష్, ఎల్లంకి లింగస్వామి, జాజుల జలంధర్, బత్తుల లింగస్వామి, లింగస్వామి, వందలాది మంది గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.

# సదరం స్లాట్ బుకింగ్ పై ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయం

చేల్లం పాండురంగారావు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా వికలాంగులు సదరం సర్టిఫికెట్ కోసం గతంలో స్లాట్ బుకింగ్ కోసం అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని సదరం స్లాట్ బుకింగ్ పై ముఖ్యమంత్రి నిర్ణయం అభినందనీయమని పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు అన్నారు. మంగళవారం ఆయన మర్రిగూడెం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం టిఆర్ఎస్ పాలనలో స్లాట్ బుకింగ్ ప్రతినెల ఒకసారి మాత్రమే రావడం వల్ల వికలాంగులు బుకింగ్ చేసుకోవడానికి వెళ్తే ఒక గంట సేపట్లో సర్వర్ క్లోజ్ కావడం వారిని తీవ్ర ఇబ్బందికి గురిచేసిందన్నారు. ఈ విషయాన్ని గమనించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్లాట్ బుకింగ్ ఎప్పుడైనా చేసుకోవచ్చని అలాంటి వెసులుబాటు ప్రభుత్వం కల్పిస్తుందని ముఖ్యమంత్రి చెప్పడం అభినందనీయమని ఆయన తెలిపారు. ప్రభుత్వం వీలైనంత త్వరగా జీవన్ విడుదల చేయాలని మొదటిసారిగా స్లాట్ బుక్ చేసుకొని అర్హులు అయ్యుండి చెక్ అప్‌లో ఫెయిల్ అయిన వారికి మరొకసారి కూడా అవకాశం కల్పించే విధంగా ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవాలని కోరారు. గ్రామాలలో ఉన్నటువంటి అర్హత కలిగిన వికలాంగులను గుర్తించి మండల స్థాయిలో సదరం క్యాంపులు కూడా నిర్వహించాలని సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి వికలాంగుల పక్షాన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు

# దూదిపాల శ్రీధర్ రెడ్డి జన్మదిన వేడుకలు



కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : ప్రముఖ వ్యాపారవేత్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దూదిపాల శ్రీధర్ రెడ్డి జన్మదిన సందర్భంగా మంగళవారం ఎంపీపీ కార్యాలయంలో జరిగిన పుట్టినరోజు వేడుకలో కొండమల్లేపల్లి ప్రెస్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని శాలువాతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, ఉపాధ్యక్షులు బొడ్డుపల్లి ముత్యాలు, ప్రధాన కార్యదర్శి నంద్యాల వెంకటేశ్వర్లు, సంయుక్త కార్యదర్శి మొహినోద్దీన్, కోశాధికారి సిలువేరు శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ చేపూరి కార్తీక్, పెద్దిశెట్టి మహేందర్, భూతరాజు సైదులు, రమావత్ సేవ,ఖదీర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి ఏరియా ఆసుపత్రిలో

# మరుగున పడిన వైద్యసేవలు

- ఎండీ జహంగీర్




భువనగిరి మేజర్‌న్యూస్:పేరుకే జిల్లా ఆసుపత్రి,వైద్య సేవలు నిల్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా బఅందం జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిని పరిశీంచగా,సరైన వైద్య సేవలు రోగులకు అందడంలేదని తెల్పారు. జిల్లా నలుమూల నుండి ఈ ఆసుపత్రికి వైద్య సేవల కోసం వస్తే,జరైన డార్టర్లు లేక ఉన్న మందులు అందుబాటులో ఉండక,రోగికి ఆత్యవసర చిక్చికు హైద్రాబాద్‌కు రెఫర్ చేయడం జరుగుతుందని తెల్పారు. అదేవిధంగా ఈ ఆసుపత్రికి 20డాక్టర్ల పోస్టులను,ఇద్దరు ల్యాబ్ టెక్నిషియన్‌లను నియమించాలని డిమాండ్ చేసారు. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు అయినప్పటికి ,భూ సేకరణ చేయడంలో విఫలం చేందినారని తెల్పారు. ఆసుపత్రిని అబివృద్ధి చేయడంలోని కమీటిలో అనుభవజ్ఞులైన రాజకీయ నాయకులకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర కమీటి సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యవర్గ సభ్యులు దాసరి పాండు,జిల్లా కమీటి సభ్యులు మాయ కృష్ణ,దయ్యాల నర్సింహ,గడ్డం వెంకటేష్,నాయకులు ఈర్లపల్లి ముత్యాలు,చింతల శివ,అంజయ్య తదితరులు పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ ఓటర్ల స్లిప్పుల పంపిణీ

నడిగూడెం, మేజర్ న్యూస్:ఈనెల 27న జరగనున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించిన ఓటర్ స్లిప్పులను మండలంలో పంపిణీ చేసినట్లు తాసిల్దార్ హేమమాలిని తెలిపారు. మంగళవారం పత్రికల వారితో మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్‌కు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసినట్లు పోలింగ్ స్టేషన్లో ఓటర్లకు ఇబ్బంది లేకుండా సౌకర్యాలు కల్పించామని తెలిపారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : భారతదేశ మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. దేశంలో సాంకేతిక స్థాయి పెరగాలనే లక్ష్యంతో రాజీవ్ గాంధీ పని చేశారని దేశ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించిన వ్యక్తిగా ఆయనని పలువురు అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, మాజీ మాల్ మార్కెట్ చైర్మన్ అనిల్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నీలిమ చంద్రశేఖర్, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, మాజీ జెడ్పిటిసి మేతరి యాదయ్య, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, తిరుగండ్లపల్లి సర్పంచ్ ఐతపాక జంగయ్య, మహిళా నాయకురాలు మెండు దీపికా రెడ్డి, యూత్ లీడర్ బేత వెంకటేష్, ఈద రాములు, జమ్ముల వెంకటేష్ గౌడ్, మాతంగి నవీన్, పల్లె మల్లేష్, మాధగోని శ్రీను, పంతంగి సుధాకర్, గొట్టిముక్కుల దేవేందర్, ఎలిమినేటి సత్తిరెడ్డి, ఇబ్రహీం, వ0పు వెంకట్, గ్యార యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

**మునుగోడు :** భారతదేశ 6వ ప్రధాన మంత్రి, భారతరత్న, స్వర్గీయ రాజీవ్ గాంధీ



33వ వర్ధంతి వేడుకలను మంగళవారం మునుగోడు ఎంఎల్ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలసి రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. అనంతరం మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఐటి రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టిన ఘనత రాజీవ్ గాంధీదే అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నక్క వెంకన్న, కుంభం చెన్నా రెడ్డి, నకిరేకంటి యాదయ్య, నడింపల్లి యాదగిరి,జక్కల శ్రీను, పాలకూరి యాదయ్య, మాదగోని రాజేష్, మాదగోని దేవలోకం, భిమగోని స్వామి, భిమగోని ముత్యాలు పాల్గొన్నారు.

**భువనగిరి :** భారత ప్రదాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్దంతిని పురష్కరించుకుని పిసిసి డెలిగెట్ తంగళ్లపల్లి రవికుమార్ ఆద్వర్యంలో భువనగిరి పట్టణంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమా వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.ఈ సందర్భంగా మాటలాడుతు దేశం కోసం ప్రణాలను అర్పించిన గొప్ప ప్రజా నాయకుడు అని కొనియాడినారు.దేశంలోని 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కును కల్పించిన ఘనుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.దేశంలోకి కంప్యూటర్ యుగంను తీసుకు వచ్చి,ప్రపంచ దేశాలతో పోటి పడిన వ్యక్తి అని అన్నారు.అయన ఆశయాలను నేటి తరం యువత ముందుకు తీసుకు పోవాలని అన్నారు.ఈ కార్యక్రమములో భువనగిరి మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్,భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశేట్టి వెంకటేశ్వర్లు,భువనగిరి పట్టణ అధ్యక్షులు కూర వెంకటేష్,కౌన్సిలర్ ఈరపాక నరసింహ,తాడూరి నరసింహ,తదితరులు పాల్గోన్నారు.



**భువనగిరి(మోటకొండూర్) :** మండల కేంద్రంలో స్వర్గీయ భారత ప్రదాని రాజీవ్



గాంధీ వర్దంతిని మండల కాంగ్రేస్ వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి మహేందర్ పట్టణ అధ్యక్షులు అనంతల నవీన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్దంతి కార్యక్రమమునకు జిల్లా జాయింట్ సెక్రటరీ భాస్కరుని రఘునాధ రాజు, మాజీ మండల అధ్యక్షులు సిరబోయిన మల్లేష్ యాదవ్ పాల్గోన్ని రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్ళులు అర్పించారు.అనంతరం మాటలాడుతు రాజీవ్ గాంధీ దేశానికి ఒక దిక్సూచీ వంటి వారని తెల్పారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించారని తెల్పారు.కంప్యూటర్ యూగంను అందించిన మేధావి అని కోనియాడినారు.దేశంలో ఎన్నో సంస్కరణలు తీసుకు వచ్చి భారత దేశం ప్రపంచలో సూపర్ పవర్ కంట్రీగా మార్చిన ఘనత వారికే దక్కుతుందని తెల్పారు. వారి అశయాలను నేటి తరం వారు ముందుకు తీసుకుపోవాలని అన్నారు. అనంతరం స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు భూమడ్ల ఆశోక్,మండల ప్రదాన కార్యదర్శి వంగల మల్లేష్,పట్టణ వర్కింగ్ ప్రసిడెంట్ వంగపల్లి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ బుగ్గ శ్రీశైల్యం, మాజీ ఉప సర్పంచ్ రేగు శేఖర్,కొల్లూరి యాదగిరి,కొల్లూరి నాగరాజు, వడ్డేబోయిన పాండు, గాజుల వెంకటేష్,భూమండ్ల మహేష్, మహేష్ పాల్గోన్నారు.

**నూతనకల్ :** ఆధునిక భారత నిర్మాత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడు



కలను మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్, జిల్లా నాయకులు మెంచు చక్రయ్య,దరిపెల్లి వీరన్న, మరాటి రామస్వామి, రాచకొండ అయోధ్య, బంటు క్రాంతి, జటంగి గణేష్ యాదవ్, ఇరుగు కిరణ్, గుణగంటి వెంకన్న, బంటు బద్రి, యువజన కాంగ్రెస్ నాయకులు నెల్లుట్ల మహేష్, మట్టి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** భారతదేశ మాజీ ప్రధాన మంత్రి దివంగత రాజీవ్ గాంధీ వర్ధంతి



వేడుకలను మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సాంకేతిక రంగంలో నూతన పద్ధతులను ప్రవేశపెట్టిన మేధావి రాజీవ్ గాంధీ అని గుట్ట ఎంపీపీ చీర శ్రీశైలం అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి మాజీ ధర్మకర్త పెలిమెల్లి శ్రీధర్ గౌడ్, నాయకులు సుడుగు జీవన్ రెడ్డి, ఎరుకల హేమేందర్ గౌడ్, ముఖ్యర్ల వెంకటేష్ యాదవ్, ప్రవీణ్ గౌడ్, శివరాత్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**కోదాడ టౌన్ :** మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకుడు షేక్ రఫీ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాజీవ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా షేక్ రఫీ మాట్లాడుతూ దివంగత మాజీ ప్రధాని రాజీవ్ చేసిన సేవలను కొనియాడారు. నాయకులు దొంతగాని అంజయ్య గౌడ్, చింతకుంట్ల సూర్యం, రవి పాల్గొన్నారు.



### బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి

# ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి



నూతనకల్, మేజర్‌న్యూస్ : బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని పట్టభద్రులందరూ మొదటి ప్రాధాన్యత ఓటును వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో పట్టభద్రుల ఓట్లను అభ్యర్థిస్తూ మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధికార ప్రతినిధి బత్తుల విద్యాసాగర్, బిఆర్ఎస్ నాయకులు గాడుదుల లింగరాజు, మహేశ్వరం మల్లికార్జున్, ఇరుగు సందీప్,మొగుళ్ళ వెంకన్న, ధర్మారపు మధు, ఇరుగు అంజయ్య, చిర్ర మహేష్,కోడి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కేంద్రాల తనిఖీ

### సెక్టార్ ఆఫీసర్ శ్రీనివాసరావు




నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మద్దిరాల, ఆత్మకూర్ (ఎస్) మండలాలలో ఏర్పాటుచేసిన ఎమ్మెల్సీ పోలింగ్ కేంద్రాలను పిఎస్ నెంబర్ 435, 436, 445 లను సెక్టార్ ఆఫీసర్ శ్రీనివాసరావు మంగళవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు వహించాలని పోలింగ్ కేంద్రాల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ప్రసాద్, వీఆర్ఏ జహంగీర్ పోలింగ్ కేంద్రాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుడి మృతిపట్ల పలువురు సంతాపం

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన ఐలగోని నరసింహ ఇటీవలే మృతి చెందాడు. గోడకొండ్ల రిజర్వాయర్‌లో తనతో పాటు పనిచేస్తున్న కార్మికులు మంగళవారం మృతుని దశదినకర్మలో పాల్గొని ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గోడకొండ్ల మాల్ రిజర్వాయర్ కార్మికులు పాల్గొన్నారు.



# దేశం కోసం ప్రాణత్యాగం చేసిన దేశోద్ధారుకుడు రాజీవ్ గాంధీ : జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 21): దేశాభివృద్ధికై పరితంపించి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన త్యాగశీలి స్వర్గీయ రాజీవ్ గాంధీ అని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 33 వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం కందుకూరు మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... దేశాన్ని సాంకేతిక రంగంలో పురోగాభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని పేర్కొన్నారు. అతి పిన్న వయసులో ప్రధానమంత్రి పదవిని చేపట్టి దేశ భవిషత్‌కు బాటలు వేశారని అన్నారు. ఎల్‌టీటీఈ తీవ్రవాదుల మానవ బాంబు దాడలో ప్రాణాలు అర్పించారని, రాజీవ్ గాంధీ వర్ధంతి మే 21 ను తీవ్రవాద వ్యతిరేక దినోత్సవంగా జరుపుకుంటామని వివరించారు. కార్యక్రమంలో సబావత్ కృష్ణానాయక్, రాణప్రతాప్‌రెడ్డి, ఎండి అఫ్జల్‌బేగ్, డిల్లీ శ్రీధర్, సుధాకర్‌రెడ్డి, జగన్, సౌడపు వెంకటేష్ గౌడ్, రామ్‌రెడ్డి, విజ్ఞేశ్వర్‌రెడ్డి, జగదీష్ ప్రశాంత్ కుమార్, యుగంధర్ గౌడ్, గణేష్ నాయక్, పాండురంగారెడ్డి, బాబు,అనిల్, శేఖర్, పెరుమల్ల శేఖర్, దేవేందర్, భాస్, యాదగిరి,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ రూల్స్ నిబంధనలను పాటించాలి : ఎస్సై బలరాం నాయక్

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21 )ప్రతి ఒక్కరూ తప్పకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని మైనర్లకు వాహనాలు ఇస్తే ట్రాఫిక్ రూల్స్ ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆమనగల్లు ఎస్సై బలరాం నాయక్ హెచ్చరించారు. మంగళవారం పట్టణకేంద్రంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోలో పరిమితికి మించి ఎక్కువమందిని ప్రయాణికులను ఎక్కించుకుంటే అట్టి ఆటోలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు యూనిఫాం ధరించాలన్నారు. మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తే లైసెన్స్ రద్దు తో పాటు జైలు శిక్ష పడుతుందని సూచించారు. ఆటోలో ప్రయాణించే మహిళలపై మర్యాదపూర్వకంగా నడుచుకోవాలన్నారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనబడితే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అదే విదంగా బయట వ్యక్తులు బహిరంగంగా ప్రదేశాల్లో వెంచర్లలో రోడ్లపైన యూవకులు. పెద్దలు .ఎవ్వరైనా బయటి ప్రదేశాల్లో మద్యం సేవించిన తాగిన మత్తులో ఎవరికైనా ఆటంకం కల్పించిన వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై బలరాం నాయక్ హెచ్చరించారు.



# పట్టణంలో రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21) భారతదేశ మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమనగల్లు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ . భారతదేశంలో సాంకేతిక కరణ టెలికాం రంగా సంస్థలను వునాదులు వేసిన భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు జగన్, పట్టణ అధ్యక్షులు వస్పుల మనయ్య, జిల్లా కార్యదర్శి కృాఎష్ణ నాయక్, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, ఎంగలి ప్రసాద్, కాలే మలయ్య, మైసయ్య, అలిమ్, సురేష్ నాయక్, ఖాదర్, శ్రీకాంత్, మైసయ్య,చంద్ర శేఖర్ గౌడ్, ఫరీద్, ఫిరోజ్, హరిలాల్, మహేష్, కుమార్ గౌడ్, కొండల్ రెడ్డి ,సురేష్, రామకృాఎష్ణ, శేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## అనుమతి లేకుండ తాటి, ఈత చెట్లను నరికితే కఠిన చర్యలు తప్పవు

### - ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 21): ప్రొహిబీషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అనుమతి లేకుండా తాట, ఈతచెట్లను నరకడం, గెలలను కట్‌చేయడం చట్టవిరుద్ధమని ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాథ్ చౌహాన్ తెలిపారు. ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని ఆమనగల్లు, కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి మండలాల్లో ఎవరైనా అనుమతి లేకుండ ఈత, తాటి చెట్లను నరికినా, గెలలు కట్ చేసినా వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడతాయని ఆయన హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఇటివల ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని కొన్ని గ్రామాలలో తాటి, ఈతవనాల తొలగింపు, చెట్లు, గెలలు నరికితే చట్టపరమైన చర్యల గురించి గీతాకార్మికులు, రైతులు, రియల్ వ్యాపారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా వ్యవరించి తాటి, ఈత వనాలను తొలగించినా, చెట్లు, గెలలను కట్ చేసినా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# బాధిత కుటుంబానికి తాజా మాజీ సర్పంచ్ ఎల్.ఎన్.రెడ్డి ఆర్థిక సహాయం

## అధైర్యపడవద్దు అండగా వుంటామని భరోసానిచ్చి రూ. 5వేలు అందజేత

కడ్తాల్, మేజర్‌న్యూస్ (మే 21): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన కేశని జంగయ్య అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ మేరకు విషయం తెలుసుకున్న కడ్తాల్ తాజా మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి మంగళవారం స్థానిక నాయకులతో కలిసి నీమ్స్ ఆసుపత్రికి చేరుకొని బాధితుడు జంగయ్య, కుటుంబీకులను పరామర్శించారు.అధైర్యపడొద్దని, అండగా తానున్నానని భరోసా కల్పించి వైద్య ఖర్చుల నిమిత్తం 5వేల రూపాయలను బాధిత కుటుంబీకులను అందజేశారు. అనంతరం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి జంగయ్యకు మెరుగైన వైద్యం అందించి త్వరగా కోలకునేలా చూడాలని ఎల్.ఎన్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో ఫోన్‌ద్వారా మాట్లాడుతూ ప్రస్తుతం అందుబాటులో ఉన్న ముఖ్యమంత్రి సహాయ నిధికి అధనంగా రెండు లక్షల రూపాయల ఎల్ఓసి అందేవిధంగా చూస్తామని బాధితుడికి భరోసానిచ్చినట్లు లక్ష్మినర్సింహ్మారెడ్డి తెలిపారు. బాధితుడు జంగయ్యను పరామర్శించిన వారిలో స్థానిక నాయకులు నాగరాజు తదితరులు ఉన్నారు.



# రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివి

## జల్ పల్లిలో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 21):ప్రధానమంత్రిగా రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు మరువలేనివని జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు అన్నారు. రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీలో దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు కాంగ్రెస్ నాయకులు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.గాంధీ కుటుంబం మొత్తం దేశానికి, దేశ ప్రజల సేవకే అంకితమైందన్నారు. స్వర్గీయ రాజీవ్ గాంధీ భారతదేశ సాంకేతిక అభివృద్ధి ఆధ్యుడు, పరిపాలనలో సంస్కరణలు తెచ్చిన నాయకుడు అని అన్నారు. దేశం కోసం తన ప్రాణాన్ని త్యాగం చేసిన మహనీయుడని,నవభారత నిర్మాత,భారతరత్న దివంగత స్వర్గీయ రాజీవ్ గాంధీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో మన్న రవికుమార్,కే శ్రీకాంత్, బాబు, బాలాజీ,మాజీ వార్డ్ మెంబర్ కరుణమ్మ,శాంతమ్మ, డాక్టర్ మనోజ్ కుమార్, ఖడ్గం శ్రీహరి, జర్పాటీఆంజనేయులు, కర్ణాకర్ రెడ్డి,కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాకు అంతరాయం: ఏఈ రమేష్ గౌడ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మే 21): కందుకూరు సబ్‌స్టేషన్‌లో పరిధిలోని కందుకూరు ఫీడర్ పరిధిలో చెట్ల కొమ్మలు తొలగించే పనుల కారణంగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ రమేష్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. కందుకూరు టౌన్,కొత్తగూడ టౌన్, కొత్తూర్ పరిధిలోని రైతులు, వర్తక, వాణిజ్యదారులు, వినియోగదారులకు ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని వినియోగదారులు గమనించి సహకరించాలని ఏఈ కోరారు.

# ఘనంగాగోలి శ్రీనివాసరెడ్డి పుట్టినరోజు వేడుకలు





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21 )తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్, జన హృాఎదయ నేత గోలి శ్రీనివాస్ రెడ్డి వుట్టినరోజు వేడుకలను బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరువుకున్నారు. బీఆర్ఎస్ పార్టీ యువనేత సతీష్ ఆధ్వర్యంలో బస్టాండ్ సమీపంలో కేక్ కట్ చేసి, సంబారాలు చేసుకున్నారు. అనంతరం నిరుపేద కుటుంబానికి చెందిన రాములమ్మ, మహేశ్వరి లకు 50 కేజీల బియ్యం బస్తాలను అందజేశారు. కార్యక్రమంలో మైనారిటీ నాయకుడు ఖలీల్, రానుంతల మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, సైదులు గౌడ్, వెంకటయ్య, మాజీ మార్కెట్ డైరెక్టర్ దేరంగులవెంకటేష్, కిరణ్, సుమన్ నాయక్, కొమ్ము ప్రసాద్, శివ, రమేష్, లడ్డు, రాఘవేందర్, వినయ్, వినోద్, జంగయ్య, మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 21 )ఆమనగల్ మండలంలోని 33కెవి మరియు 11కెవి ఆకుతోటపల్లి,మరియు 11కేవి కాటన్ మిల్ ( విఠాయి పల్లి) లైన్ లలో చెట్లు తొలగించే కారణముగా బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని కరెంట్ ఏఈ సీతారాములు తెలిపారు. అదేవిధంగా ఆకుతోటపల్లి గ్రామములో ఫీడర్ పైన ఉన్న ఇండస్ట్రీస్ కి ఉదయం 9.00 గం.ల నుండి మధ్యాహ్నం 1.00 గం. ల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందనీ అలాగే 11 కెవి ముర్తుజపల్లి లైన్ లో మధ్యాహ్నం 2:30 నుంచి 5:30 గంటల వరకు విద్యుత్కు అంతరాయం ఉంటుందన్నారు. ప్రజలందరూ గమనించి తమకు సహకరించాలని ఏఈ సీతారాం ఒక ప్రకటనలోకోరారు.

# ఆర్ యు బైయింగ్ రైట్ కొత్త ప్రచారం ప్రారంభించిన ఫ్రీడమ్ ఆయిల్స్




హైదరాబాద్ మేజర్ న్యూస్: ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ తమ నూతన ప్రచారం ఆర్ యు బైయింగ్ రైట్ ? (మీరు సరైనది కొనుగోలు చేస్తున్నారా?) ను ప్రారంభించింది. ఒక లీటర్ నూనె పాకెట్ ను కొనుగోలు చేస్తున్న సమయంలో ఆ వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేయడానికి ప్రారంభించిన ధ్యాన్- సే-లిజియే ప్రచారానికి పొడిగింపుగా ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్ ఈ కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. భారత ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ నిబంధనల ప్రకారం, ప్రతి 1 లీటర్ సన్‌ఫ్లవర్ ఆయిల్ 910 గ్రాముల నూనెను కలిగి ఉండాలి, అయితే కొన్ని బ్రాండ్‌లు 1 లీటర్ ప్యాక్ లా కనిపించే ప్యాక్‌ను తక్కువ పరిమాణంలో (850-870 గ్రాములు) వంట నూనెతో విక్రయిస్తున్నాయి. ఆర్ యు బైయింగ్ రైట్ ? అనే ప్రచారం, వినియోగదారులను కొనుగోలు చేసే ముందు ప్యాక్‌పై పేర్కొన్న వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేయమని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది, తద్వారా వారు మోసపోకుండా ఉంటారు. ఈ ప్రచారం ప్రజలను 'అవగాహన కలిగి ఉండండి, అప్రమత్తత తో వ్యవహరించండి' అని హెచ్చరిస్తుంది. తక్కువ నూనెతో 1 లీటర్ పౌచ్‌ని పోలి ఉండే నూనె ప్యాక్‌ను కొనుగోలు చేసి మోసపోవద్దని కోరుతుంది. ప్యాక్‌ను తిప్పి, ప్యాక్‌లోని నూనె పరిమాణాన్ని తనిఖీ చేయాలని, ప్యాక్‌పై పేర్కొన్న పరిమాణానికి సరైన ధరను చెల్లించటం మరియు మోసపూరిత ప్రక్రియల బారిన పడకుండా తమను తాము రక్షించుకోవాలని ఇది వినియోగదారులను కోరింది. ఫ్రీడమ్ రిఫైన్డ్ సన్‌ఫ్లవర్ ఆయిల్ యొక్క ప్రతి 1 లీటర్ పౌచ్ లో 910 గ్రాముల శుద్ధి చేసిన సన్‌ఫ్లవర్ ఆయిల్ ఉందనే గ్యారెంటీని కూడా ఈ ప్రచారం హైలైట్ చేస్తుంది. ఈ సందర్భంగా జెమినీ ఎడిబుల్స్ , ఫ్యాట్స్ ఇండియా లిమిటెడ్‌లో సేల్స్ , మార్కెటింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శ్రీ పి చంద్ర శేఖర రెడ్డి మాట్లాడుతూ, మా ప్రచారం 'ఆర్ యు బైయింగ్ రైట్ ?' వినియోగదారుల సాధికారత పట్ల మా నిబద్ధతను తెలియజేస్తుంది. వినియోగదారులకు వారి హక్కుల గురించి తెలియజేయడం మరియు మార్కెట్‌లో తాము ఏమి కొనుగోలు చేస్తున్నారో వారు అర్థం చేసుకునేందుకు తగిన ప్రయత్నం చేస్తున్నాము. వినియోగదారులు తమను తాము మోసపోకుండా కాపాడుకోవడానికి, ఏదైనా బ్రాండ్ సన్‌ఫ్లవర్ ఆయిల్‌ని కొనుగోలు చేసే ముందు ప్యాక్ లోని వంట నూనె పరిమాణాన్ని తనిఖీ చేయడం అవసరం. ఫ్రీడమ్ హెల్తీ కుకింగ్ ఆయిల్స్ వద్ద మేము ప్రతి 1 లీటర్ పౌచ్‌లో 910 గ్రాముల ఎడిబుల్ ఆయిల్ ఉంటుందని హామీ ఇస్తున్నాము. మీరు కొనుగోలు చేసే ముందు పౌచ్‌లోని నూనె పరిమాణాన్ని తనిఖీ చేయమని వినియోగదారులకు మేము అభ్యర్థిస్తున్నాము - ఎల్లప్పుడూ సరిగ్గా కొనండి అని అన్నారు.

## బజాజ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యానికి టాటా మోటార్స్ ఒప్పందం



హైదరాబాద్, మేజర్ న్యూస్ : డీలర్‌లకు ఫైనాన్సింగ్ ఎంపికలను మెరుగుపరచడానికి అలాగే సులభతరం చేసే ప్రయత్నంలో భాగంగా, భారతదేశంలోని ప్రముఖ ఆటోమోటివ్ తయారీదారు, టాటా మోటార్స్ యొక్క అనుబంధ సంస్థలు - టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ భారతదేశంలోని అత్యంత వైవిధ్యభరితమైన ఆర్థిక సేవల సమూహాలలో ఒకటైన బజాజ్ ఫిన్‌సర్వ్ లిమిటెడ్‌లో భాగమైన బజాజ్ ఫైనాన్స్‌తో భాగస్వామ్యం కలిగి చేసుకున్నాయి. వారి ప్యాసింజర్, ఎలక్ట్రిక్ వాహనాల డీలర్లకు సప్లై చైన్ ఫైనాన్స్ సొల్యూషన్స్ అందించడానికి, ఈ అవగాహన ఒప్పందం ఎంఓయు ద్వారా, టిఎంపివి, టిపిఈఎం డీలర్‌లకు కనీస కొలేటరల్‌తో నిధులను యాక్సెస్ చేయడంలో సహాయపడటానికి బజాజ్ ఫైనాన్స్ యొక్క విస్తృఎతమైన పరిధిని ఉపయోగించుకోవాలని కంపెనీలు లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ భాగస్వామ్యానికి సంబంధించిన ఎంఓయు పై మిస్టర్ ధీమన్ గుప్తా, చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్, టాటా ప్యాసింజర్ ఎలక్ట్రిక్ మొబిలిటీ లిమిటెడ్ మరియు డైరెక్టర్, టాటా మోటార్స్ ప్యాసింజర్ వెహికల్స్ లిమిటెడ్ అలాగే మిస్టర్ సిద్ధార్థ భట్, చీఫ్ బిజినెస్ ఆఫీసర్, బజాజ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంతకం చేశారు. బజాజ్ ఫైనాన్స్ భారతదేశంలో అత్యంత వైవిధ్యభరితమైన ఎన్ బిఎఫ్ సిలలో ఒకటి, ఇది 83.64 మిలియన్లకు పైగా కస్టమర్‌లకు సేవలు అందిస్తోంది. మార్చి 31, 2024 నాటికి, నిర్వహణలో ఉన్న కంపెనీ ఆస్తులు ఛ3,30,615 కోట్లుగా ఉన్నాయి.

## శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రసారం ప్రారంభం




హైదరాబాద్ మేజర్ న్యూస్ : నవ సమాజానికి ఆదర్శవంతమైన విలువలను చాటి చెప్పిన మహా విష్ణువు అవతార గాథే శ్రీ మధ్ రామాయణం. తండ్రి మాట జవదాటని కొడుకుగా, అన్నగా, ఏకపత్నీవ్రతుడిగా ,స్నేహితుడిగా, ప్రజల క్షేమం కోసం ధర్మం తప్పని రాజుగా, అందరికి ఆదర్శంగా నిలిచిన శ్రీరామగాథను ఎన్నిసార్లు చూసినా తనివి తీరదు. ఈ శ్రీమద్ రామాయణం సీరియల్ లో.. శ్రీ రాముని అవతార విశిష్టత,జన్మ వృాఎత్తాంతం,...లంకాధిపతి అయిన రావణాసురుడి జన్మ వృాఎత్తాంతం మొదలుకుని రామాయణంలోని అన్ని ఘట్టాలను కనులకు కట్టినట్లుగా అద్భుతమైన సాంకేతిక విలువలతో అత్యద్భుతంగా చిత్రీకరించి శ్రీ రామ గాథను జెమిని టివి అభిమాన ప్రేక్షకులందరికి ఎప్పటికి గుర్తుంది పోయేలా అందించడం జరుగుతోంది. వాల్మీకి విరచిత రామాయణం శ్రీమద్ రామాయణంగా సూపర్ గ్రాఫిక్ టెక్నాలజీతో, అనుభవజ్ఞులైన నటీనటుల పెరఫార్మెన్సు తో, మనుసుని ఆకట్టుకునే డైలాగ్స్ తో , ప్రతి తెలుగు ప్రేక్షకుడిని అలరించడానికి మే 27 వ తేదినుండి. సోమవారం నుండి శనివారం వరకు, ప్రతి రోజు సాయంత్రం 6 గంటల 30 నిమిషాలనుండి 7 గంట 30 నిమిషాల వరకు ప్రసారం కానుంది. శ్రీమద్ రామాయణం సీరియల్ ప్రారంభ సందర్భంగా జెమిని టివి, జెమినిలో కాసుల వర్షం అనే కాంటెస్ట్‌ని నిర్వహిస్తోంది. మే 27 నుండి జూన్ 1 వరకు ప్రసారమయ్యే శ్రీమద్ రామాయణం సీరియల్ ఎపిసోడ్స్ లో ఆరు రోజులపాటు అడిగే ప్రశ్నలకు ప్రేక్షకులు మిస్డ్ కాల్ ద్వార సమాధానాలను తెలియజేసి 1000 రూపాయిల నగదు బహుమతిని పొందే అవకాశం ఈ కాంటెస్ట్ ద్వారా లభిస్తుంది. ప్రతి రోజు 500 మంది లక్కీ విజేతలని ఎన్నుకుంటారు. ఈ అవకాశం ఈనెల 27 నుండి జూన్ 01 వరకు మాత్రమే..! ప్రతిరోజు సాయంత్రం 6.30ని.ల నుండి రాత్రి 9 గంటల వరకు జెమిని టివి చూడండి జెమినిలో కాసుల వర్షం కాంటెస్ట్ లో పాల్గొనండి లక్కీ విజేతలుగా నగదు బహుమతిని గెలవండి.

## ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అవగాహన అవసరం

**- బంధన్ మ్యూచువల్ ఫండ్ ఈక్విటీస్ హెడ్ మనీష్ గున్వానీ**



హైదరాబాద్, మేజర్ న్యూస్: ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై అవగాహన కలిగి ఉండాలని బంధన్ మ్యూచువల్ ఫండ్ ఈక్విటీస్ హెడ్ మనీష్ గున్వానీ తెలిపారు. 2024 నాటి అనిశ్చితులను నావిగేట్ చేస్తున్న ప్పుడు.. కచ్చితమైన పోర్ట్‌ఫోలియో నిర్వహణ, ఆర్థిక డైనమిక్స్‌పై అవగాహన కలిగి ఉండటం కీలకమన్నారు. వైవిధ్యభరిత పోర్ట్‌ఫోలియోను నిర్వహిం చడం ద్వారా పెట్టుబడిదారులు మార్కెట్ ఒడిదుడుకులను భరించగలరని పేర్కొన్నారు. నిరంతరం అభివృాఎద్ధి చెందుతున్న పెట్టుబడి దీర్ఘకాలిక వృాఎద్ధిని నిర్ధారిస్తుందని పేర్కొన్నారు. ఈ ఆర్థిక సంవత్సరం రెండో నెలలోకి అడుగుపెడుతున్నప్పుడు, ప్రపంచ ఈక్విటీ మార్కెట్‌లో ముందున్న అనిశ్చితులు, అవకాశాలను పరిగణనలోకి తీసుకోవడం ముఖ్యమన్నారు. గ్లోబల్ ఎకనామిక్ ల్యాండ్‌స్కేప్‌లలో మార్పులు, మారుతున్న భౌగోళిక రాజకీయ ఒత్తిళ్ల ప్రభావాలలో చిక్కుకోకుండా ఉండటానికి, సమీప భవిష్యత్తులో నావిగేట్ చేయడానికి తగిన పోర్ట్‌ఫోలియో వ్యూహాలను రూపొందించుకోవాలని తెలిపారు.

2024లో గ్లోబల్ ఎకానమీకి మూడు అంశాలు ఉన్నాయన్నారు. సాఫ్ట్ ల్యాండింగ్ (1994-95 సైకిల్) - 2023లో గ్లోబల్ ఎకానమీ అనుసరించి, వృాఎద్ధిని దెబ్బతీయకుండా ద్రవ్యోల్బణం తగ్గుతుందని తెలిపారు. ఇది 2024లో మాంద్యంలో పడకుండా ప్రపంచ ఆర్థిక మందగమనాన్ని ఊహించిందన్నారు. భారత ఆర్థిక విభాగ దృాఎక్పథాన్ని పరిశీలిస్తే ఆశావాద చిత్రం కనిపిస్తుందన్నారు. సంపన్న వినియోగం (రియల్ ఎస్టేట్, ఆధునిక రిటైల్, హోటళ్లు, విమానయానం మొదలైనవి) దృాఎక్పథం బలంగా ఉంది, కానీ అధిక వడ్డీ రేట్లు పెండెంట్-అప్ డిమాండ్ మందగించడం సంభావ్య సవాళ్లను కలిగిస్తుందన్నారు. మరోవైపు మధ్య ఆదాయం, గ్రామీణ వినియోగం (ఎఫ్ఎంసీజీ, 2-వీలర్లు, సిమెంట్, వినియోగదారు మన్నికైనవి మొదలైనవి) బలహీనంగా ఉన్నప్పటికీ, ఎన్నికల వ్యయం, కోవిడ్/ద్రవ్యోల్బణం ప్రభావంతో మెరుగైన అవకాశాలు ఉన్నాయన్నారు. స్థిరమైన ఆర్థిక వ్యవస్థ, ఆశాజనకమైన కరెన్సీ డైనమిక్స్ నుంచి ప్రయోజనం పొందగలరన్నారు. ముఖ్యంగా ఇంటర్నెట్, బీమా వంటి రంగాలలో నాణ్యమైన వృాఎద్ధి స్టాక్‌ల వాల్యుయేషన్ సహేతుకంగా కనిపిస్తుందన్నారు.

## తాజ్ కృష్ణ హెూటల్‌లో అతిపెద్ద ఫ్యాషన్ లైఫ్ స్టైల్ ఎగ్జిబిషన్ 8వ ఎడిషన్



సోమాజిగూడ/మేజర్ న్యూస్:ఫేర్ మీడియా-ఇండియన్ డిజైనర్స్ హాట్ తన రెండు రోజుల ప్రీమియం ఫ్యాషన్ మరియు లైఫ్‌స్టైల్ ఎగ్జిబిషన్ యొక్క 8వ ఎడిషన్‌ను బంజారా హిల్స్ లోని తాజ్ కృాఎష్ణ హోటల్లో ఏర్పాటు చేసింది. ఇండియన్ డిజైనర్స్ హాట్ ఆధ్వర్యం లో ఇక్కడ ప్రదర్శించబడే జీవనశైలి ఉత్పత్తుల శ్రేణితో సందర్శ కులకు ఆనందాన్ని కలిగిస్తోందని నిర్వాహకులు తెలిపారు . మే 21 మరియు 22 తేదీలలో హైదరాబాద్‌లోని ఐకానిక్ తాజ్ కృాఎష్ణ హోటల్‌లో రెండు రోజుల పాటు కొన సాగుతుందని తెలిపారు . ఈ బహుళ-ఉత్పత్తి ఎగ్జిబిషన్‌లో కళాత్మక మరియు ప్రత్యేక శ్రేణి ఉత్పత్తులు, జాతి మరియు ఫ్యూజన్ డిజైనర్ దుస్తులు, బహుమతి వస్తువులు, ఆభరణాలు, నార, కుడ్యచిత్రాలు, హస్తకళలు, కళాఖండాలు, మట్టి పాత్రలు, చెక్క శిల్పాలు, క్యూరియస్, క్రిస్టల్, లెదర్, జూట్, సిరామిక్ మరియు మరెన్నో ఉన్నాయనీ నిర్వాహకులు పేర్కొన్నారు.

## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి



బంజారాహిల్స్,మేజర్ న్యూస్: మాజీ ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ గారి వర్ధంతిని పురస్కరించుకొని ఈరోజు సోమాజిగూడ చౌరస్తాలో గల శ్రీ రాజీవ్ గాంధీ విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ శ్రీమతి దీపా దాస్ మున్షి గారు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు గౌరవనీయులు శ్రీ బట్టి విక్రమార్క గారు, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు , మాజీ ఎంపీ వి. హనుమంతరావు గారి తో కలిసి నివాళులర్పించిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి శ్రీమతి పి. విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యేమరియు ఇంచార్జ ఖైరతాబాద్ నియోజకవర్గం)కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## హయత్ నగర్ ప్రాంతంలో నేడు విద్యుత్ కు అంతరాయం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్; హయత్ నగర్ పరిధిలో 11 ఫీడర్లలో చెట్ల నరికివేత కోసం మరియు కొన్ని చిన్నపాటి నిర్వహణ పనుల కోసం 1 గంట 30 నిమిషాల పాటు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని హయత్నగర్ ఏఈ బి.ఆంజనేయులు తెలిపారు. మంగళ వారం ఆయన మాట్లాడుతూ మతమ్మతుల కారణంగా 11 వీరబద్రనగర్ నుండి 33/11 మదర్ డెయిరీ పరిధిలో సుబోధ కాలనీ, సుబ్రమణ్య కాలనీ, సూర్యనగర్ 11 గంటల నుండి 12:30 గంటల వరకు, 11 వీరబద్రనగర్ నుండి 33/11 మదర్ డెయిరీ పరిధిలో సూర్య నగర్, వీరబద్రనగర్, వుకట్ నగర్ 3 నుంచి 4.30 ప్రాంతంలో, 11 (ఆటోనగర్) 33/11 ఆటోనగర్ నుండిఆల్ ఇండియా రేడియో, హయత్నగర్ ప్రాంతాల్లో 3 నుంచి 4.30 ప్రాంతాల్లో కరెంటు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు మిద్దెల జితేందర్ కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్

చండూరు మండలంలో

# ఎమ్మెల్సీ ఓటర్లను కలిసిన బరిగల దుర్గాప్రసాద్ మహారాజు



చండూరు, మేజర్‌న్యూస్ : మంగళవారం ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ప్రచారంలో భాగంగా తుమ్మల పల్లి గ్రామం గ్రాడ్యుయేట్స్ కలిసి డి.ఎస్.పి ధర్మ సమాజ్ పార్టీ బలపరిచిన బరిగల దుర్గాప్రసాద్ మహారాజుకు మీ మొదటి ప్రాధాన్యత ఓటేసి మహనీయులు జ్యోతిరావు పూలే అంబేద్కర్ కాన్సిరాములు కలలుగన్న వారి రుణాన్ని ఓటు అనే ఆయుధం ద్వారా క్రమసంఖ్య 11 పైన వేసి వారి రుణాన్ని తీర్చుకోవాలని మండల ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షులు నేరెళ్ల లింగయన్ ఎమ్మెల్సీ ఓటర్లను అభ్యర్థించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ప్రశాంత్, రాజ్ కుమార్, రుద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలి

## సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులను వాడాలి అని మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు డి.ఎల్లయ్య రైతులకు సూచించారు. గత వారం భూసార పరీక్షలు చేయించుకున్న రైతులకు మంగళవారం మండలంలోని పులిపల్పుల క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో భూసార పరీక్షల ఫలితాల పత్రాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు భూసార పరీక్షలు చేయించుకోవాలన్నారు. మునుగోడు మండలం పరిధిలోని గ్రామాలలో ఎక్కువగా భాస్వరం ఉన్నదని రైతులు తగ్గించుకోవాలని సూచించారు. వానాకాలం సీజన్ ప్రారంభం అయిన దృష్ట్యా రైతులందరూ సూక్ష్మ పోషకాలను వాడాలని తెలిపారు. అదేవిధంగా పచ్చి రొట్టె ఎరువులను జీలుగా, జనుము వాడినట్లయితే భూసారాన్ని పెంచుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పులిపల్పుల వ్యవసాయ విస్తరణ అధికారి మాధగోని నరసింహ గౌడ్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి చరణ్, గ్రామ రైతులు ఖమ్మంపాటి రామకృష్ణ, బొలుగురి రవి, ఊశయ్య నగేష్, వెంకన్న, సింగం శ్రీశైలం, పందుల యాదమ్మ రైతులు పాల్గొన్నారు.

## వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రయ భవనానికి

# ఆర్థిక సహాయం అందజేసిన గోలి నరేందర్ రెడ్డి

బీబీనగర్,మేజర్,న్యూస్‌: మండలకేంద్రంలో నిర్మిస్తున్న వయో వృద్ధుల సంక్షేమ సంఘం ఆశ్రయ భవనానికి ఎంపీటీసీ-2 గోలి నరేందర్ రెడ్డి తన వంతు సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ వయో వృద్ధుల సంక్షేమానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసుల సత్యనారాయణ గౌడ్,ఎర్రం మనోహర్,కాసుల సత్యనారాయణ గౌడ్,ఆగమయ్య గౌడ్,బొర్ర లింగా రెడ్డి,నరసింహ రెడ్డి,సన్నిబోయిన ప్రసాద్,మంగ అశోక్,వీరేశం,ముత్యాలు,శివయ్య పాల్గొన్నారు.



# ప్రశ్నించే గొంతుక తీన్మార్ మల్లన్నను గెలిపించండి

## - ప్రమోద్ కుమార్



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఈనెల 27వ తేదిన జరుగుతున్న పట్టభద్రుల ఎన్నికలలో భాగంగా నల్లగొండ,ఖమ్మం,వరంగల్ జిల్లాల నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నను విద్యావంతులు,మేధావులు తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని భువనగిరి మున్సిపాల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్,రాష్ట్ర నాయకులు ప్రమోద్ కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు విద్యావంతులను కలసి ఓటు అర్థించారు. తీన్మార్ మల్లన్న అలాయాస్ చింతపండు నవీన్ ప్రశ్నించే గొంతుక అని,అనేక నిర్బంధాలను ఎదుర్కోని,జైలు జీవితంను కూడ అనుభవించిన ప్రజా నాయకుడు అని తెల్పారు. తుర్కపల్లి మండల పరిదిలోని మాధాపూర్ గ్రామానికి చేందిన లోకల్ నాయకుడు అని తెల్పారు. నిత్యం ప్రజా సమస్యలపైన చిర్చంచే నాయకుడు అని,ప్రజా సమస్యలను వెలికితిసే వ్యక్తి అని అన్నారు. 2 కార్యక్రమములో భువనగిరి మాజీ చైర్మన్ బర్రె జహంగీర్,సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు దర్గాయి హరిప్రసాద్, కాల్య నాగరాజు, డాకూరి ప్రకాశ్,తీన్మార్ మల్లన్న టీం రాష్ట్ర కమీటి సభ్యులు రమేష్,నాకోటి రాము, కూర శివ పాల్గోన్నారు.

# ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి

## - బీజేపీ మండల అధ్యక్షులు బోడిగె సాంబశివ గౌడ్



కొండమల్లేపలి, మేజర్‌న్యూస్ : ఖమ్మం వరంగల్ నల్గొండ పట్టభద్రుల ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని పట్ట బద్రులు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాష కొండమల్లేపల్లి పట్టణంలో పట్టభద్రులను కలిసి తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోడిగె సాంబశివ గౌడ్, మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్, కురంపల్లి సర్పంచ్ బొడ్డు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి జంగిడి మల్లేష్, ఉపాధ్యక్షులు కుంభం గిరి, భారతీయ జనతా యువమోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్, సోషల్ మీడియా కో కన్వీనర్ నెల్లికంటి గోపి, మాజీ గిరిజన మోర్చా ఉపాధ్యక్షులు అంజి నాయక్, వెంకీ,అంజి నాయక్, గణేష్,శివ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

***నల్గొండ టౌన్ :*** మాజీ టీఎస్పీఎస్సీ మెంబర్, బీజేపీ నాయకులు విఠల్ నిరుద్యోగులు విద్యార్థులు ఉద్యోగులకు కావాల్సిన అంశాలపై అవగాహన కలిగి నిరుద్యోగుల పక్షాన కౌన్సిల్ లో ప్రశ్నించే వ్యక్తి బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డిని గెలిపించి మండలికి పంపాలని మాజీ టీఎస్పీఎస్సీ మెంబర్, బీజేపీ నాయకులు విఠల్ పట్టభద్రులకు సూచించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి,మెదక్ పార్లమెంట్ ప్రభారి బస్వాపురం లక్ష్మీ నరసయ్య, బీజేపీ నాయకులు సుభాష్ చంద్ర తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తక్కువ కాలంలోనే ప్రజలచేత వ్యతిరేకత ఎదుర్కొంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలలు గడిచినా 20 ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు. ఏడాదికి 2లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఆరు నెలలు గడుస్తున్నా ఉద్యోగ నియామకాలకు నోటీస్ నోటిఫికేషన్లు ఇవ్వకపోవడం దారుణమన్నారు. ఉద్యోగులకు పీఆర్సీ, 4 డీఏలను ఇవ్వడంలో కూడా విఫలమైందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా దివాలా తీసిందన్నారు. కేసీఆర్ రీతిలోనే రేవంత్ రెడ్డి కూడా నిరుద్యోగులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. జూన్ 4వ తేదీ తర్వాత తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని, కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే మౌనంగా ఉండడం తప్ప ప్రశ్నించడం కుదరదన్నారు. జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు బిజెపి ఉపాధ్యక్షురాలు డీకే అరుణ నల్గొండకు రానున్నారని,రేపు ఓబీసీ మోర్చా అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ హాజరవుతారని,24వ తేదీన జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో నల్గొండ జిల్లా పట్టభద్రుల సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, పోతెపాక సాంబయ్య, మహిళా మోర్చా ఈసీ మెంబర్ శ్రీలత, జిల్లా అధ్యక్షురాలు రావెళ్ల కాశమ్మ, గడ్డం మహేష్, గుండ్లపల్లి శాంతి స్వరూప్,తదితరులున్నారు.






# ఆలయానికి విరాళం

కోదాడ రూరల్, మేజర్ న్యూస్ : యర్రవరం దూళ్లగుట్టపై వెలసిన బాల ఉగ్ర లక్ష్మీ నర్సింహ స్వామి దేవాలయానికి కూచిపూడికి చెందిన పసుపులేటి లక్ష్మీనారాయణ రూ.50,001లు విరాళం అందజేశారు. ఆలయ కమిటీ సభ్యులు దాత కుటుంబాన్ని సన్మానించి, జ్ఞాపిక అందజేశారు. ఎంపీపీ మల్లెల రాణి బ్రహ్మయ్య, జడ్పీటీసీ కృష్ణకుమారి శేషు, వరదారావు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.